జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 18 | జనవరి | 2026 ♦ పేజీలు : 4



# ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

- రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖల

మిగతా 2 లో...



# పెండింగ్ నగర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి
- ఖమ్మం 9వ డివిజన్ లో సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నగర అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత,జౌళి,సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మం 9వ డివిజన్ రోటరీనగర్ లో 35 లక్షలతో 400 మీటర్ల మేరకు నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని కొత్తగా చూసిన వారు చాలా మార్పు వచ్చినట్లు గమనిస్తున్నారని, పారిశుద్ధ్యం చాలా ఇంప్రూవ్ అయిందని అన్నారు. కార్పోరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు మిగిలి ఉన్న 4 నెలల సమయంలో కార్పోరేటర్లు పూర్తి చేయించుకోవాలని మంత్రి సూచించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని,మనం చేపట్టే పనులు నాలుగు కాలాల పాటు ఉపయోగపడే విధంగా నాణ్యతతో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో ప్రారంభించిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు స్థానిక కార్పొరేటర్లు బాధ్యత తీసుకోవాలని, నష్టపోతున్న పేదలకు ప్రత్యామ్నాయంగా ఇండ్లు, స్థలాలు ఇస్తామని మంత్రి తెలిపారు. టీ.డీ.ఆర్. విధానం

మిగతా 2 లో...



# లాటరీ పద్ధతి ద్వారా మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక లాటరీ పద్దతి ద్వారా జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మున్సిపల్ వార్డులలో మహిళలకు రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీకి సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్ స్థితిగతులను తెలుపుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సత్తుపల్లి,మధిర,ఏదులాపురం,వైరా, కల్లూరు మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ,ఎస్సీ,బీసీ,జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ.పద్మశ్రీ, మున్సిపల్ కమీషనర్లు,సంబంధిత అధికారులు, ఎలక్షన్ సెక్షన్ డిటి అన్సారీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గోన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డికి ఘన స్వాగతం

- పుష్పగుచ్చంతో స్వాగతించిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో పాల్గొనేందుకు శనివారం ఖమ్మం వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డికి టియుడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కమిటీల నాయకులు, పలువురు జర్నలిస్టులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా సిపిఐ కార్యాలయం గిరి ప్రసాద్ భవన్ వద్ద పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మిగతా 2 లో...

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పటిష్ట బందోబస్తు

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. హెలిప్యాడ్, సీఎం కాన్వాయ్ రూట్, వీఐపీ పార్కింగ్ స్థలాలు, బారికేడ్లు తదితర భద్రతాపరమైన ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై ఖమ్మం టౌన్ పరిధిలోని సప్తపధి ఫంక్షన్ హాల్లో, రూరల్ డివిజన్ పరిధిలో బ్రీఫింగ్ నిర్వహించి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి

మిగతా 2 లో...

## నగర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా అమలు చేసేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల వ్యాపారాలు పెరుగుతాయని, మన ఆస్తులకు విలువ వస్తుందని అన్నారు. సైడ్ డ్రైయిన్స్ మీద ఫుట్ పాత్ పనులు పూర్తి చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణ పనులు చేయాలని అన్నారు.నగరంలో చేపట్టిన రోప్ వే, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అన్నారు. లకారం నిర్వహణలో లోపాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 35 లక్షల రూపాయల వ్యయంతో సిసి డ్రైయిన్ నిర్మాణ పనులు చేపట్టామని, వీటితో పాటు అవసరమైన పనులు మంజూరు.చేసినట్లు తెలిపారు. 9వ డివిజన్ లో విద్యుత్ స్తంభాల తరలింపు కోసం ఎన్.పి.డి.సి.ఎల్. కు చెల్లింపులు పూర్తి చేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మునిసిపల్ ఇంజనీర్లు,ఎన్పిడిసిఎల్, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ఠ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి...)

ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ సీపీ సూచించారు. మద్దులపల్లి హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం, సభ వేదిక ప్రాంతాల పరిసరాలు, అలాగే రూట్ బందోబస్త్ విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బంది సమయస్ఫూర్తితో,క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు.కార్యక్రమానికి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం హెలిప్యాడ్ నుండి ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమ ప్రాంతం వరకు కాన్వాయ్ రిహార్సల్స్ ను నిర్వహించారు.సీఎం కాన్వాయ్ రూట్లో ట్రాఫిక్ సమస్య లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, ఏసీపీలు పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్ కి ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి...)

కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్,సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ,ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ, ఈనాడు వెంకటేశ్వర్లు, చెరుకూరి గోపాలరావు, రాఘవరావు, రామారావు, రాము, వేదగిరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)

మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం రాత్రి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జనవరి 18న జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్,పైలాన్ ఆవిష్కరణ,నర్సింగ్ కళాశాల వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎటువంటి తప్పులు జరగకుండా ఏర్పాట్లు పూర్తి కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన లో డిప్యూటీ సీఎం,మంత్రులు, ఇతర వివిఐపి,వీఐపీలు పాల్గొంటారని తెలిపారు.ఈ తనిఖీలో మంత్రి వెంట ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆదివాసీలపై సర్పంచ్ అరాచకం.

- కులాల మధ్య చిచ్చు.
- తమకు ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన పోలంపల్లి గ్రామస్తులు.



**కారేపల్లి,జనవరి 17, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఇటీవల గెలుపొందిన సర్పంచ్ దారావత్ హేమలత,ఆమె భర్త మిషన్ భగీరథ ఏఈ(ప్రభుత్వ ఉద్యోగి)ధరావత్ బాలాజీలతోపాటు మరి కొంతమంది కలిసి ఆదివాసి గిరిజనులపై అరాచకాలకు పాల్పడుతున్నారని పోలంపల్లి నాగయ్య గుంపుకు చెందిన ఆదివాసి గిరిజనులు శనివారం కారేపల్లి పోలీసులను ఆశ్రయించారు.అనంతరం స్థానిక కొమరం భీమ్ సెంటర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి పోరాట హక్కుల సమితి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు పూనెం శివరాములు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పోలంపల్లి గ్రామపంచాయతీలో ఆదివాసి పూనెం హిమబిందు స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్కు పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు.అయితే ఆదివాసి కోయ కుటుంబానికి చెందిన హిమబిందు ఎన్నికల్లో పోటీ చేయడాన్ని జీర్ణించుకోలేక గెలుపొందిన బంజారా కులానికి చెందిన సర్పంచ్ హేమలత అతని భర్త బాలాజీ తో పాటు ఇంకొంత మంది కలసి కోయ కులస్తుల మధ్య గొడవలు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఇంకోసారి కోయ కులస్తులు ఎన్నికలలో పోటీ చేస్తే చంపుతామని పరోక్షంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ గిరిజనులపై అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఆదివాసీ గిరిజనులపై సర్పంచ్,తన భర్త, అనుచరులు చేస్తున్న అరాచలకాలను అరికట్టి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కానునట్టు వెల్లడించారు. ఈ విషయమై ఆదివాసి జిల్లా రాష్ట్ర సంఘం నాయకులతో కూడా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో తుడుందెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్పెం డెకట్ల యాకయ్య దొర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి రామారావు, మండలం తుడుం దెబ్బ అధ్యక్షుడు వట్టం నాగేశ్వర రావు, ఆదివాసి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ ఈసాల రాంబాబు,జిల్లా నాయకులు ఎట్టి సత్యనారాయణ, జబ్బ శివరాం, కోరస సంజీవ్ పాల్గొన్నారు.

## రైతు ముంగిట పశు వైద్య సేవలు

- జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రూప్ కుమార్.



**నేలకొండపల్లి, జనవరి 17 ప్రజాజ్యోతి:** రైతు ముంగిట పశు వైద్య సేవలు అందించేందుకు సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో పి. రూప్ కుమార్ తెలిపారు. మండలం లోని రాయగూడెం లో శనివారం గోపాల మిత్ర ఆధ్వర్యంలో ప్రత్యేక శిభిరం ను నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లా లో 248 గోపాలమిత్రల ద్వారా రైతులకు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు. అందుకు గోపాలమిత్ర ద్వారా ఏర్పాటు చేస్తున్న వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోపాలమిత్ర ల * వైద్య సేవలతో రైతులు పశు సంతతి ని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా లో రైతుల సౌకర్యార్థం మరిన్ని వైద్య శిభిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గోపాలమిత్ర లకు అందాల్సిన పెండింగ్ * ప్రోత్సాహకాలను సోమవారం నాటికి అందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వర రావు, సర్పంచ్ బోయిన వేణు, ఉప సర్పంచ్ ప్రేమకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.కిషోర్, చెరువుమాదారం వైద్యాధికారి డాక్టర్. సాహితీ, గ్రామ పెద్దలు నంబూరి రామారావు, బైరు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ద్వారా వైద్య విద్యార్థికి ఆర్థిక భరోసా



**కల్లూరు జనవరి 17 ప్రజా జ్యోతి** కల్లూరు మండలం అంబేద్కర్ నగర్ నివాసి కనపర్తి హనుమంతు వసంత దంపతుల ద్వితీయ కుమార్తె కనపర్తి కృష్ణవేణి వైద్య విద్యార్థి చతుర్ధ త్రైమాసికంలో ఆర్థిక సహాయం లో ముందుండి స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ సభ్యులు వరకా రామారావు మిత్రులు పుసులూరి శ్రీకర్ సోదరి దేవ బత్తిన షాలిని తనవంతుగా సేవా దృక్పథంతో విద్యార్థి కృష్ణవేణికి ఆర్థికంగా 33 వేల రూపాయలను అందించారు. వైద్య విద్య పూర్తి అవసరమైన ఆర్థిక సహాయం అందించిన షాలిని కిరణ్ దంపతులకు మరియు స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు శ్రీవ్యాల్, సభ్యులు వరక రామారావు,వాలంటీర్లకు కృష్ణవేణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్దీ రామకృష్ణ,చిత్తూరు కృష్ణ లు తదితరులు పాల్గొన్నారు.

## కావేటి నాగమ్మ మృతదేహం వద్ద నివాళులర్పించిన మండల మున్నూరు కాపు సంఘ నాయకులు.



**కారేపల్లి, జనవరి 17, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉమ్మడి మాధారం గ్రామ శాఖ మున్నూరుకాపు సంఘం కమిటీ అధ్యక్షులు కావేటి నాగేశ్వరావు తల్లి కావేటి నాగమ్మ అనారోగ్యంతో మరణించినారు. శనివారం ఆమె మృతదేహన్ని సింగరేణి మండల మున్నూరు కాపు సంఘ నాయకులు సందర్శించి ఆమె మృతదేహానికి పూలమాలేసి ఘన నివాళులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి, మీ కుటుంబానికి మున్నూరు కాపు సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం కోశాధికారి వాకాటి సురేష్, సంఘ సభ్యులు రెడ్డబోయిన నరసింహారావు,పొట్లకాయల రమేష్, టీ.రంగా రావు, కంచి సాయి తదితరులు ఉన్నారు.

## నూతన సర్పంచ్ లను సన్మానించిన అజ్మీరా వీరన్న.



**కారేపల్లి, జనవరి 17, ప్రజా జ్యోతి:** సంక్రాంతి సందర్భంగా సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక సర్పంచ్ మెదరి వీరప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి వివిధ గ్రామాల సర్పంచ్లు శనివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గిరిజన నాయకుడు అజ్మీరా వీరన్న కూడా హాజరయ్యారు. ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను. అజ్మీర వీరన్న శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని తెలిపారు. ప్రభుత్వనికి సంబంధించిన పథకాలను పేదలకు చేరే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు సింగరేణి సర్పంచ్ మేదిరిన వీరప్రతాప్,భాగ్యనగర్ తండ సర్పంచ్ బాణోత్ హిరాలాల్, చిన్నమడెంపల్లి సర్పంచ్ బానోత్ పద్మా రూప్ల నాయక్ , పాత కమలాపురం సర్పంచ్ తేజవత్ బాబురావు, సింగరేణి మాజీ ఉపసర్పంచ్ గౌస్,చంద్ర నాయక్, గంగరబోయిన మురళీ ,క్రికెట్ కెప్టెన్లు తెలకలపల్లి శ్రీను,గుగులోత్ రాంబాబు ,నాగి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సిపిఎం పార్టీకి పూర్వ వైభవం రాబోతుంది



**ముదిగొండ జనవరి 17(ప్రజా జ్యోతి)** ముదిగొండ మండలం గోకినేపల్లిలో తొలి కమ్యూనిస్టు పార్టీ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు,అమరులు కామ్రేడ్స్ మచ్చా వీరయ్య,వెలగపూడి కృష్ణమూర్తిలా 77వ సంస్మరణ సభ మచ్చా వీరయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్,(సిపిఐ ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు పి ప్రసాద్, సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు,సిపిఎం రాష్ట్ర జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్,బండి పద్మ సీనియర్ నాయకులు రాయల వెంకటేశ్వర్లు,మచ్చా వీరయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.తొలిత మచ్చా వీరయ్య స్తూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మచ్చా విద్యాసాగర్ ఇంటి ఆవరణములో ఆయన అధ్యక్షతన జరిగిన సభలో పైన పేర్కొన్న నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల ఎకరాలను కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన పేదలకు పంచిపెట్టి,ఉద్యమంలో 4వేల అమరవీరులు బలిదానం అయ్యారని,కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో గోకినేపల్లికి ఒక గుర్తింపు ఉందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మచ్చా త్యాగం మరువలేనిదని,ఆయన సేవలు స్ఫూర్తి దాయకమని నాయకులు పేర్కొన్నారు. నాటినుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలపై నిర్బంధకాండ పాలకులు ప్రయోగిస్తున్నారని, ఉద్యమాలపై అణిచివేత, అక్రమ కేసుల్లో జైల్లోకి పంపిస్తున్నారని పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను నాయకులు దుయ్యబట్టారు. కేంద్రంలో ప్రధాని మోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పతు మహిళలు,రైతులు,శ్రామిక వర్గాలపై తీవ్రమైన దాడులు చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ సమాజానికి అవసరమన్నారు.ఆకలి అణిచివేత,పేదరికం దరిద్రం ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీలు ఉంటాయన్నారు. చిన్న దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న దుర్మార్గపు దాడిని మన భారతదేశ ప్రధాని మోడీ. ఖండించకపోవడం విచారకరమన్నారు.మచ్చా వీరయ్య రక్తతర్పణంతో ఎర్రజెండా మరింత ఎరుపెక్కిందన్నారు.ఆయన ఆశయాల సాధనకు పునరకితం కావాలన్నారు. వెనుజుల,క్యూబా,ఇరాన్ ఇరాక్,దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న దాడి దుర్మార్గమన్నారు. మార్చి 31 కల్లా దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని ప్రధాని మోడీ,హోం మంత్రి అమిత్ షా కలలు కంటున్నారని,ఆకలలు నెరవేరవని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీని దేశంలో లేకుండా చేయటం ఎవరి తరం కాదన్నారు.ప్రధాని మోడీ అమిత్ షా లేకుండా పోతారేమోగాని కమ్యూనిస్టు పార్టీ,నింగి నేల ఉన్నంతవరకు ఎర్రజెండా రెపరెపలు ఉంటాయన్నారు. సమ సమాజం నిర్మాణం కోసం కలలగన్న మచ్చా వీరయ్య జీవితం ఆదర్శప్రాయం,ప్రేరణ నూతన చరిత్రకు పునాది కావాలన్నారు.అనంతరం మచ్చా వీరయ్య జీవిత చరిత్ర పై ప్రముఖ రచయిత ఎన్ తిర్మల్ రచించిన పుస్తకాన్ని నాయకులు ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్,పయ్యావుల ప్రభావతి,పుల్లయ్యటీపీఎఫ్ నాయకులు మోడెం వెంకన్న,జనవిజ్ఞాన వేదిక నాయకులు మచ్చా సూర్యనారాయణ, లక్ష్మి,రవిచంద్ర,చిత్రా రవి,డి విజయ్ కుమార్,మచ్చా క్రాంతి కార్,సమతా శ్రీధర్,గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళపల్లి శ్రీనివాసరావు,మచ్చా వీరయ్య కుటుంబ సభ్యులు,విప్లవ కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు అభిమానులు, స్థానికులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# సీతారాంపురం గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టకు సర్పంచ్ భారీ విరాళం



**ముదిగొండ జనవరి 17(ప్రజా జ్యోతి ):**ముదిగొండ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వెలిసిన గ్రామదేవతలు గంగమ్మ తల్లి, కట్ట మైసమ్మ తల్లి, మరియు పేరంటాలమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవానికి గ్రామం ముస్తాబవుతోంది. ఈ పవిత్ర కార్యక్రమ నిర్వహణకు మరియు అన్నదాన కార్యక్రమం, అర్చకుల ఖర్చుల నిమిత్తం గ్రామ సర్పంచ్ తోట వెంకటేశ్వరరావు తన ఉదారతను చాటుకున్నారు.సర్పంచ్ తోట వెంకటేశ్వరరావు 6 లక్షల రూపాయల నగదును గ్రామ పెద్దల సమక్షంలో శనివారం అందజేశారు. విగ్రహ ప్రతిష్టాపన మరియు అన్నదాన కార్యక్రమం ఫిబ్రవరి 21వ తేదీన ఘనంగా జరగనుంది. 17వ తారీఖు నుంచే ఈ ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు వార్డు మెంబర్లు తోట రామారావు, కొత్తపల్లి నాగార్జున, వట్టె వీరభద్రం, రాగం నాగేశ్వరరావు, జైపాల్ రెడ్డి, మునగంటి ఎల్లయ్య, కొండలు, సంగయ్య, ఒట్టే వెంకటరామయ్య, వార్డు మెంబర్లు వెంకటనారాయణ, షేక్ గౌస్, వట్టె వెంకటేశ్వర్లు గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామస్తులందరూ కలిసి విజయవంతం చేయాలని సర్పంచ్ , గ్రామ పెద్దలు కోరారు.

# గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి



**నేలకొండపల్లి, జనవరి 17 ప్రజా జ్యోతి:**గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని “అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ పొట్ల లక్ష్మి సూచించారు. గ్రామంలో నిర్వహించిన షటీల్, వాలీబాల్, క్రికెట్ పోటీలలో విజేతలకు శనివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...గ్రామీణ క్రీడల వలన యువత మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సాహించాలని కోరారు. క్రీడల వలన గ్రామీణ యువత లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి వెలుగులోకి వస్తుందన్నారు. యువత చెడు మార్గాలను వదిలేసి... సమాజ సేవా వైపు పయనించాలని సూచించారు. క్రీడల నిర్వహాకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంశెట్టి వేణు. వార్డు సభ్యులు అడపాల వెంకటేశ్వర్లు, కొత్తా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పొట్ల చంద్రశేఖర్, వాసంశెట్టి రవి, శంకర్రావు, పసుపులేటి నరసింహారావు, సుంకర నరసింహారావు, సాయి, చింటూ, వాసంశెట్టి ఆజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ శ్రేణులు నందమూరి తారక రామా రావు వర్ధంతి పురస్కరించుకుని భారీ ఏర్పాట్లు

- సొంత ఖర్చులతో ప్రచార సామాగ్రిని తెప్పించిన జిల్లా నాయకులు వనమ వాసు
- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నగరం పసుపు మయం కావాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున స్మరణ కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సర్వసన్నద్ధమయ్యాయి. ముఖ్యంగా త్వరలో జరగబో యే కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఈ కార్యక్రమాన్ని కేడర్ లో కొత్త ఉత్సాహాన్ని నింపేలా నాయకులు ప్రణాళికలు రూ పొందించారు.సొంత ఖర్చులతో భారీ ప్రచార సాగ్రిఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు పార్టీ పట్ల, ఎన్టీఆర్ పట్ల ఉన్న అచంచలమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా, సుమా రు 25 వేల రూపాయల సొంత నిధులతో భారీ ఎత్తున ప్రచార సామాగ్రిని జిల్లా నాయకులు వనం వాసు తెప్పించారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా ఈ ఏర్పాట్లు చేసినట్లు నాయకులు పేర్కొన్నారు.కార్యకర్తల్లో జోష్ నింపేందుకు నగరాన్ని పసుపు మయం చేసేందుకు కండవలు 500, జెండాలు 600, తోరణాలు 800 బస్తాలు పార్టీ శ్రేణు లు, కార్యకర్తలు ధరించేందుకు తెప్పించారు.కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యం విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ మనకు నేర్పిన క్రమశిక్షణ,పేదల పట్ల ఉన్న సేవా భావమే మన ఆయుధాలు.త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటేందుకు ఈ వర్ధంతి వేడుకలు ఒక నాంది, అని జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార సామాగ్రిని జిల్లాలోని అన్ని డివిజన్ల కార్యకర్తలకు పంపిణీ చేసి, ప్రతి గడపకూ ఎన్టీఆర్ ఆశయాలను,పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్తామని వెల్లడించారు.

# హక్కుల కోసం పోరాడేది ఎర్ర జెండా



**కల్లూరు జనవరి 17 ప్రజా జ్యోతి:**కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు. కల్లూరులోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో వేము రాంబాబు మాట్లాడుతూ కార్మికులు హక్కులు సంక్షేమం కోసం కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు. నిరంతరం కార్మికుల వెంట ఉంటూ వేతనాలు సంక్షేమం కోసం జీవోలు పెరుగుదల బీమా తదితర సంక్షేమాల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా అని అన్నారు. శ్రమకు తగిన వేతనం లభించేలా దసల వారి ఆందోళనలకు కమ్యూనిస్టు పార్టీలు సిద్ధమవుతున్నాయని అనేక పోరాటాలు చేస్తున్నాయని రాంబాబు అన్నారు. పలు రంగాలలో పనిచేస్తున్న అందరికీ అండగా ఉంటున్నది సిపిఐ, ఏఐటీయూసీ అని అన్నారు. ఆదివారం జరిగే సిపిఐ వందేళ్ళ ముగింపు సభను కార్మికులు కర్షకులు జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు, పలు రంగాలలో పనిచేస్తున్న పాఠశాల స్వీపర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపాలిటీ కార్మికులు, ఊడల కృష్ణమూర్తి, వజేర్మియా , పాగా సత్యవతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జనరల్ రిజర్వ్డ్ మహిళ

- మున్సిపాలిటీలో మొదలైన ఎన్నికల హడావుడి

**సత్తుపల్లి జనవరి17(ప్రజా జ్యోతి ):**సత్తుపల్లి మున్సిపాలిటీ రిజర్వేషన్ ఖరారు శనివారం కావటంతో ఒక్కొక్కరిలో ఎలక్షన్ ఊపు అందుకుంది. గత కొంత కాలం నుండి మున్సిపల్ చైర్ పర్సన్ కోసం ఎంతో మంది ప్రాకులాడి, రిజర్వేషన్ ఏమవుతుందో అని ఆశలు తో ఉన్నవారికి ఈరోజుతో, మున్సిపాలిటీ చైర్ పర్సన్ జనరల్ మహిళ రిజర్వుడవడంతో ఒక్కసారిగా ఆశలు అనగారిపోయా యి. 23 వార్డులు రిజర్వేషన్ ఖరారు కావడంతో అత్యధికంగా 8 వార్డులు జనర ల్ మహిళ కావటం విశేషం.1వ వార్డు జనరల్,2వ వార్డ్ ఆన్ రిజర్వుడ్ మహిళ,3వ వార్డు అన్ రిజర్వ్డ్ మహిళ, 4వ వార్డ్ బీసీ,5వవార్డు బిసి,6వ వార్డు అన్ రిజర్వ్ మహిళ, 7వ వార్డు అన్ రిజర్వుడు మహిళ,8వ వార్డు జనరల్, 9వ వార్డు ఎస్టి,10వ వార్డు ఎస్సి,11 వ వార్డు జనరల్, 12వ వార్డు ఎస్సీ మహిళ, 13వ వార్డు బీసీ మహిళ, 14వ వార్డు అన్ రిజర్వ్, 15వ వార్డు బీసీ,16వ వార్డు ఎస్సి, 17వ వార్డు అన్ రిజర్వ్ మహిళ, 18వ వార్డు జనరల్ మహిళ, 19వ వార్డు అన్ రిజర్వుడు మహిళ, 20 వ వార్డు బిసి,21 వ వార్డు జనరల్,22వ వార్డు బీసీ మహిళ,23వ వార్డు బీసీ మహిళ రిజర్వేషన్లు ఖరారు అయినాయి. 23 వార్డులకు గాను మగవారి ఓట్లు 13,620,మహిళలు 15,195 అత్యధికంగా మహి ళా ఓట్లు ఉండటం విశేషం. అత్యధిక ఖర్చుతో ఎలక్షన్ ఉంటుందని, వ్యక్తిగతం, డబ్బుపై ఎక్కువ ఆధారపడుతుంది కాబట్టి గెలుపు ఓటములు వ్యక్తిత్వాలు, ఆర్థిక స్థితి నిర్ణయించుతుంది అనటంలో అతిశయోక్తి లేదు. ఇటీవల జరిగిన ఒక సమావేశం వలన దగ్గర, దగ్గరగా 6 వార్డులు కాంగ్రెస్ కి కలిసి వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనా సత్తుపల్లి రాజకీయం ప్రత్యేకత కలిగి ఉంటుంది. ప్రజలు ఎవరిని గెలిపిస్తారు, ఎవరికి పీఠం అందజేస్తారో వేచి చూడాల్సిందే.



## బ్రెయిన్ సర్జరీ జరిగిన సుధాకర్ ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం వైరా జనవరి 17 ప్రజా జ్యోతి :** ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బావ గారైన సుధాకర్ కొంతకాలంగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నారు. భట్టి సహకారంతో సుమారు 50 లక్షలు ఖర్చుతో బ్రెయిన్ సర్జరీ చేయించారు. చికిత్స అనంతరం వైరా వచ్చిన సుధాకర్ ని శనివారం ఆయన నివాసంలో కాంగ్రెస్ నేతలు కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఏఎంసి చైర్మన్ బోళ్ళ గంగారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొదిల హరినాథ్, నారపనేనిపల్లి సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వైరా అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, నాయకులు మమ్మీ అశోక్, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఐదో వార్డ్ లో పోటీకి ఆసక్తి చూపుతున్న దోనెపూడి సురేందర్



**ఖమ్మం వైరా, జనవరి 17 ప్రజా జ్యోతి:** వైరా మున్సిపాల్టీలోని రిజర్వేషన్ ఖరారు కావడంతో ఆశహావులు పోటీకి సిద్ధమవుతున్నారు. తాము కౌన్సిలర్ కావాలనె పట్టుదలతో సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు జనరల్ కావడంతో దోనెపూడి సురేందర్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నట్టు తెలిసింది. గతంలో రెండు దాపాలు గెలిచిన మాదినేని సునీత ఈసారి కూడా పోటీలో ఉండే అవకాశం ఉంది, అయితే గతంలో రెండు సార్లు ఆమె అధికార పార్టీ నుండి పోటీ చేసి గెలిచారు. ఈసారి బిఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉండటంతో ఆమెకి కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. టిడిపి పార్టీ ఐదో వార్డు దోనేపూడి సురేందర్ కి అవకాశం కల్పిస్తే పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. కాంగ్రెస్ టిడిపి సీపీఎం సిపిఐ పార్టీలు కుటమిగా ఏర్పడి బరిలో దిగితే మున్సిపాలిటీలో దాదా పు స్థానాలను కైవాసం చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంది! టిడిపి టికెట్ కేటాయించి ఐదవ వార్డు ఇస్తే సురేందర్ గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రజలు అనుకుంటున్నారు.

## శ్రీరాముల అప్పన్న మృత దేహానికి నివాళులర్పించిన

- **తోట రామారావు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక 47వ డివిజన్ బొక్కల గడ్డ ప్రాంత నివాసితుడు శ్రీరాములు అప్పన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.మృతి వార్త తెలిసి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు వెను వెంటనే గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనోధైర్యాన్ని కల్పించి మృతుని పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం దహన సంస్కరణ నిమిత్తం 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.నివాళులర్పించినతోట రమేష్,గోపాల్, చిత్తకూరి తిరుపతిరెడ్డి, శ్రీరాముల విజయ్,శ్రీరాముల శ్రీనివాస్, గరిగల అంజి,పొదిలి కోటేశ్వరరావు, కిషన్ నాయక్, లింగారెడ్డి పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు..

- **చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వుడు..**
- **ఖరీదుగా మారిన ఎన్నికల పోరు.!**




**ఖమ్మం వైరా, జనవరి 17 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల రిజర్వేషన్లు శనివారం ఖరారయ్యాయి. చైర్పర్సన్ జనరల్ మహిళ రిజర్వుడు కావడంతో ఎన్నికలు ఖరీదుగా మారడంతో పాటు రసవత్తరంగా మారనున్నాయి. వార్డుల వారీగా 1)వ వార్డ్ ఎస్సీ జనరల్, 2) జనరల్ మహిళ, 3) జనరల్, 4) ఎస్సీ మహిళ, 5) జనరల్, 6)జనరల్ మహిళ, 7) ఎస్సీ జనరల్, 8) జనరల్, 9) బిసి జనరల్, 10) ఎస్సి జనరల్, 11) జనరల్, 12) జనరల్ మహిళ 13) జనరల్ మహిళ, 14) ఎస్టి జనరల్, 15) జనరల్ మహిళ 16) బీసీ జనరల్, 17) బీసీ మహిళ 18) బీసీ మహిళ 19) జనరల్ మహిళ 20) ఎస్సీ మహిళ, ఖరారు అయ్యాయి. వైరా మొదటిసారి మున్సిపాలిటీ అయినప్పుడు 2020లో జరిగిన మొదటి పురపాల ఎన్నికల్లో ఎస్సీ జనరల్ రిజర్వేషన్ అయింది. అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆ పార్టీ అత్యధికంగా కౌన్సిలర్లు గెలుచుకొని సూతగాని జయపాల్ ని చైర్మన్గా ఎన్నుకోవడం జరిగింది. ఇప్పుడు రెండో దాప జరిగే ఎన్నికల్లో మొత్తం రివర్స్ అయింది, ఇప్పుడు జనరల్ మహిళ కావడంతో పోటీ తీవ్రతరం పెరిగింది, ఓసి లో ఉన్న ఆశహావులతోపాటు, బీసీ లో ఉన్న రాజకీయ ఉద్దండుల చూపు చైర్ పర్సన్ పీఠంపై పడింది! ఎస్సీల్లో కూడా ఒకళ్ళిద్దరు పదవి కోసం పోటీ పడే అవకాశం ఉంది! చైర్ పర్సన్ పీఠాన్ని జనరల్ మహిళకి కేటాయించడంతో అన్ని వర్గాల మహిళలకు అవకాశాన్ని కల్పించినట్లు అయింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ తమకి ఖాయమని దీమ వ్యక్తం చేస్తుంది. ఆ పార్టీ సర్వం సిద్ధం చేస్తుంది స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ తాజా, మాజీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ 20 స్థానాలు కైవాసం చేసుకోవడానికి పావులు కదుపుతున్నారు.గత సార్వత్ర ఎన్నికల్లో టిడిపి పార్టీ ద్వారా లబ్ధి పొందిన కాంగ్రెస్, మున్సిపాలిటీ ఎన్నికల్లో టిడిపికి రెండు మున్సిపాలిటీలను ఇవ్వటానికి సుముఖంగా ఉన్నట్టు తెలిసింది. అదే విధంగా సిపిఎం కి రెండు సిపిఐ కి ఒకటి కేటాయించి మహాకూటమిగా బరిలోకి దిగి మొత్తం 20 స్థానాలను కాంగ్రెస్ కూటమి కైవాసం చేసుకోవడానికి ఎత్తులు ఏస్తున్నట్టు తెలిసింది. గతంలో వైభవంగా మున్సిపాలిటీ కైవాసం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు నామమాత్రంగా ఉన్నది! ఎన్నికలంటేనే, ఖర్చుతో ముడి పడి ఉంది, కాబట్టి ఒక్కో కౌన్సిలర్ లక్షల ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. గెలుపు గ్యారెంటీ లేని దగ్గర అంత ఖర్చు పెట్టుకుని నిలబడటానికి బిఆర్ఎస్ శ్రేణులు కొంతమంది ఆసక్తి చూపటం లేదు! బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గ ఇంచార్జ్ లేకపోవడంతో నాయకుడు లేని నావలాగ ఆ పార్టీ పరిస్థితి ఉంది. పార్టీ మండల అధ్యక్షుడు రూరల్ ప్రాంతవాసి కావడం, పట్టణంలో ఉన్న నలుగురైదుగురు నాయకులు మాత్రమే వెలుగులో కనిపిస్తున్నారు, ఈ పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ 20 స్థానాల్లో పోటీ చేస్తుందా ,లేదా అనేది చూడాలి! కాంగ్రెస్ పార్టీ కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు పోవడానికి సిద్ధమైంది. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి సమీకరణలు జరుగుతాయో చూడాలి.

## ఖమ్మంలో జరగబోయే సిపిఐ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యండి

- **జల హరిసాహారావు ఆధ్వర్యంలో 51వ డివిజన్ లో ముమ్మోరంగా ఇంటింటా ప్రచారం**
- **మేము సైతం అంటూ కదిలిన జన శ్రేణులు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను పురస్కరించుకుని, 51వ డివిజన్లో ప్రచారం హోరెత్తుతోంది.సిపిఐ జిల్లా సభ్యులు జాల నరసింహారావు ఆధ్వర్యంలో మేము సైతం అంటూ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నాయి.శనివారం డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి నాయకులు, కార్యకర్తలు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జాల నరసింహారావు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ బహిరంగ సభను ఒక వేదికగా మలుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో చిన్న,పెద్ద,మహిళలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషం.మేము సైతం అంటూ కదిలివచ్చిన కార్యకర్తలు సభ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. డివిజన్ నలుమూలల నుండి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఎర్రజెండా నీడలో సామాన్యుల హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాల పుల్లయ్య జాల అన్న సూర్య జాల శ్రీను జాల సాయి కృష్ణ జాలమని కే శరణ్య పార్టీ స్థానిక నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హామీలు ఇచ్చి నెరవేర్చని కాంగ్రెస్ మంత్రులు

- **జిల్లా కాంగ్రెస్ మంత్రులపై ధ్వజమెత్తిన టిడిపి నేతలు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా నేతలు కేతినేని హరీష్, వాసిరెడ్డి భాస్కర్ రావు లు మాట్లాడుతూ తెలంగాణలో బి ఆర్ ఎస్ ను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శ్రమ కృషి ఉందని కాంగ్రెస్ నాయకత్వానికి మొత్తం తెలుసని అన్నారు, ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఒకరి తర్వాత ఒకరు పార్టీ ఆఫీస్ కి వచ్చి మీ కార్యకర్తల బలంతోనే పార్టీ అధికారంలోకి వచ్చిందని పదేపదే అభినందన తెలిపి మీ కార్యకర్తలకు మా కృషి ఎల్లప్పుడూ ఉంటదని హామీ ఇచ్చి పార్టీ కార్యాలయాన్ని రెగ్యులేజేషన్ చేస్తానని, మార్కెట్ కమిటీలలో నామినేట్ పదవుల్లో మా కార్యకర్తలతో పాటు మీ కార్యకర్తలకు చోటు కల్పించి న్యాయం చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు అతీలేదు గతి లేదు అని అన్నారు, ఖమ్మం జిల్లాలోని రాజకీయ పార్టీల ఆఫీసులను రెగ్యులేజేషన్ చేశారు. కానీ టిడిపి మీద అంత కక్ష ఏమిటి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీకి ఏమి చేయలేదని అన్నారు, ముగ్గురు మంత్రులు ఇచ్చిన మాట తప్పారని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఆక్రోశంతో ఉన్నారని అన్నారు, రేపు జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మాట తప్పిన కాంగ్రెస్ కు గట్టిగా బుద్ధి చెబుతామని ఇది ఖమ్మం జిల్లా నుండి మొదలవుతుందని మీ గలుపుకు నిద్రపోకుండా శ్రమించిన మేమే మీ ఓటమి కోసమే నిద్రపోకుండా పని చేస్తామని హెచ్చరించారు, నేడు ఖమ్మం పర్యటనకు వస్తున్న సీఎం హోదాలో మీరైనా స్పందించి కొంత చొరవ తీసుకొని పార్టీ ఆఫీసుని రెగ్యులైజేషన్ చేయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కర్నాటి సీతారాములు, జక్కంపూడి రామానుజన, వేమూరు సుబ్బారావు, దొడ్డపనేని నరసింహారావు, కొండ బాల అశోక్,దామాల శివ,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

